GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం**
**విశాఖపట్నం**

---

# గీతం పవర్ ఎనర్జీ సొసైటీ ఆధ్వర్యంలో 'ఎలక్ట్రికా 2018'

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కు అనుబంధంగా గల పవర్ అండ్ ఎనర్జీ సొసైటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) సంయుక్తంగా 'ఎలక్ట్రికా - 2018' పేరిట మంగళవారం తేది: 20-03-2018 న ఒక రోజు సాంకేతిక ఉత్సవాన్ని నిర్వహించాయి. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభకు విశాఖ స్టీల్ ప్లాంట్ థర్మల్ విద్యుత్ కేంద్రం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అజిత్ కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల పరిస్థితిని, విద్యుత్ ఉత్పాదన, పంపిణీలో ఎదరవుతున్న సవాళ్ళు వివరించారు. సాంకేతిక ఉత్సవంలో భాగంగా విద్యార్థులకు వివిధ వర్క్‌షాప్‌లను, నూతన ఆవిష్కరణలపై పేటెంట్ పొందడం గూర్చిన వివరాలను తెలియజేశారు.

కార్యక్రమంలో ఇఇఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జి.వి.ఆర్.కెశాస్త్రి, ఫ్యాకల్టీ సలహాదారు కె.అరవింద్ కుమార్, బి.శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**తేది: 20-3-2018,**
**విశాఖపట్నం.**

**ఎన్.వి.నరసింహం**
**పత్రికా సంబంధాల అధికారి**